బ॥ దశమి సెప్టెంబరు 23 ఆదివారం ఆ॥ దశమి వ 2 19 పునర్వసు ఉ 8-9, వర్జ్యం పా 4 50 అ 6-34 కు

ఆంధ్రపత్రిక

ఒకుటేయని యొవరించిన
వకవకర యుత్రియము తన మువంబున కగు బా
ధాలంతు కని చేయుటకిని
వకాయుబము తరమురకర్మవశముం జెల్లన్
(మహాభారతము)

శ్రీ శుభకృత్తు సం॥ భాద్రపద బ॥ నవమి
శనివారం

సచివాలయంలో జాప్యాలు

ప్రభుత్వంలో పని జరగాలంటే, కాగితంద్వారా గాని జరగదు. కాని ఆ కాగితం ద్వారా పని జరగడానికి ఏండ్లు పూండ్లు పట్టడం సహజమైపోయింది. ఈ విషయాన్ని గూర్చి ఈమధ్య మైసూరు రాష్ట్రంలో జరిగిన పరిశోధనల్లో ఒక ఫైలు వివిధదశలలో పరిష్కారం కావడానికి 272 రోజులు పైగా పడుతున్నదని తేలింది. ఇదిగాక, ఆ ఫైలు ముఖ్యమైంది అయితే, మంత్రి వర్గం పరిశీలన కూడా జరగవలసివుంటుంది అప్పుడుఅందుకై మరికొంతకాలం పట్టవచ్చు. దానిని కూడా కలుపుకుంటే ఈ కాలం ఒక్క సంవత్సరం మేరకు చేకినా అందులో ఆశ్చర్యం లేదు. "స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇన్ని సంవత్సరాలకు కూడా పనులు ఇట్లా జరగడము "రెడ్‌టేప్" అనేది ఇంకా సమసిపోకపోవడము విచిత్రం అనిపిస్తుంది

ప్రభుత్వంలో వివిధశాఖల్లో తగినంతమంది మనుష్యులు లేక ఇది ఇట్లా జరుగుతున్నదా అంటే అందుకు ఆస్కారం కన్పించదు ప్రతి శాఖలోనూ పైనుంచి క్రిందికి ఎంతో మంది పెద్ద ఉద్యోగులు వుంటున్నారు వీరుగాక శుమాస్తాలుకూడా కొదువ లేకుండానే వుంటున్నారు. పని ఎక్కువైనకొద్దీ పనిలో వైవిధ్యం ఏర్పడుతున్న కొద్దీ, కొత్తశాఖలూ ఏర్పడుతున్నాయి, కొత్త ఉద్యోగాలు ఏర్పాటు చేయబడుతున్నాయి కాని అసలు ఆలస్యానికి మాత్రం భంగం ఏమీ రావడం లేదు

ఇంతవరకు జనం ఉత్తరాలు ఇట్లా దారితప్పి ఆలస్యం కావడం విషయమై మాత్రమే విన్నారే గాని, అసలు ప్రభుత్వంలోనే ఇంతటి ఆలస్యం కరదు కట్టకొని వుండినట్లు బాగా విన్నజాడలేదు ఇది ఇప్పుడుమైసూరురాష్ట్రంలో ఇట్లా జరుగుతున్నట్లు ఈ పరిశీలనవల్ల తేలినా ఇతర రాష్ట్రాలలో సంగతికూడా ఇందుకు భిన్నంగా ఎంత మాత్రం వుండదు, ఉంటుందని అనుకోవానికికూడా ఆస్కారం కన్పించడంలేదు. ఎందుచేతనంటే ప్రభుత్వంతో పనివుండి వారితో వ్యవహరిస్తూ వుండే ప్రతి ఒక్కరికీ ఇది అనుభవైక వేద్యమే.

ఈ ఆలస్యం అనే జబ్బు ఒక్క సచివాలయానికే పరిమితమై లేదు ప్రభుత్వసంబంధమైన అధికారం గల ప్రతి ఒక్క విభాగంలోనూ వుంది గ్రామం దగ్గర నుంచి జిల్లా కలెక్టరేటు వరకు, అక్కడ నుంచి రాష్ట్ర మంత్రిమండలి వరకు ఇది వ్యాపించివుంది ప్రజల నిత్యజీవితంతో సంబంధించివున్న సహకారబ్యాంకులు మొదలైన వాటిల్లో ఈ ఆలస్యం గుడికట్టుకుని కాపురం చేస్తున్నది. రైతులకు ఒక కారులో ఖర్చులకుగాను అప్పు కోసం దరఖాస్తు పెట్టుకుంటే అటువంటి కార్లు రెండు గడిచిపోయినా ఆ అప్పు మంజూరు కాని సందర్భాలు చాలా వున్నాయి. ఇది పరిపాలనా పటిమకు అప్రతిష్ఠ తెస్తూవుంది

ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఇటువంటి ఆలస్యాలే వుండి వాటిని తొలగించాలంటే ఏమి చేయాలో పరిశీలించవలసిందిగా పూర్వం ఒక సంఘాన్ని వేశారు ఆ సంఘం నివేదిక కూడా ప్రకటింపబడింది కాని దాన్ని పురస్కరించుకొని పనులు జరిగినట్లు మాత్రం కన్పించడంలేదు నిజానికి ప్రస్తుత పరిపాలనా వ్యవస్థలో తీవ్రమైన మార్పులు వస్తేనే గాని ఈ ఆలస్యం తొలగదు. కొందరు ఈ ఆలస్యాన్ని అతి జాగ్రత్త క్రింద వర్ణించే వారు వున్నారు. కాని దీనికి వట్టి ఆలస్యత్వము, పనియందు ప్రేలుమాలిక అన్న అర్థం కన్నా వేరే చెప్పడమే తప్పు

మైసూరు ఉదాహరణ తీసుకుంటే రిజిస్ట్రారు దగ్గరనుంచి కదిలిన ఒక ఫైలు, కేస్‌వర్కరు దగ్గర దాదాపు నెలలు వుంటోంది. ఆ తర్వాత వైఉద్యోగులదగ్గర వారం, పక్షం, మాసం, అయిపం చొప్పున నడుస్తున్నది. నిజంగా ఇందుకు ఇంత ఆలస్యం కావాలా? ఇంత వ్యవధి కావాలా? ఒక్క ఫైలు గతే ఇట్లా అయితే తక్కిన ఫైళ్ల గతి ఏమిటి? అందుకే ఇప్పటి పద్ధతి పూర్తిగా మారవలసిన అవసరం కన్పిస్తున్నది.

ఏ పని తలపెట్టినా అది వెంటనే జరిగి ప్రయోజనకారి అయినప్పుడే, దానికి సార్థక్యం వుంటుంది. పనికాలంలో పడిన వర్షంలాగా, సకాలం జరిగినపని కూడా లాభదాయకంగా పరిణమిస్తుంది. అందువల్ల, ప్రభుత్వ యంత్రాంగంలో ఇంతటి అనవసర కాహుటాన్ని తగ్గించి పని తొందరగా పూర్తికావాలంటే ఏమి చెయ్యాలో దాన్నిగూర్చి ఆలోచించాలి ఇందుకు అధికార వికేంద్రీకరణం వల్ల కొంత పని జరగవచ్చు జిల్లాలకు సంబంధించిన అన్ని పనులు జిల్లా పరిషత్తుల అధీనం చేసి వారి సిఫార్సుల మేరకు ఉత్తర్వులను జారీ చేసే పనిని పైవారు పెట్టుకుంటే ఈ పరిస్థితి కొంత మెరుగు కావచ్చు అట్లా అని ప్రతి చిన్న విషయంలోను పై అధికారుల ప్రమేయం అనవసరం రాజ్యాంగంలో ఎట్లా కేంద్రాధికారాలు రాష్ట్రాధికారాలు, సమష్టి అధికారాలు వున్నాయో రాష్ట్రాలలోకూడా అట్లాగే వివిధ అధికారాలను విభజించి నిర్ణయించుకుంటే ఇప్పటి పరిస్థితి కొంత మెరుగు కావచ్చు

క్యూబా రష్యాలకు హెచ్చరిక

అమెరికా సెనేట్ ఆమోదం

వాషింగ్టన్ సెప్టెంబరు 20:

క్యూబాలో సైనిక సన్నాహాలను,- అని అమెరికా భద్రతకు ప్రమాదం కలిగించే పక్షంలో-అమెరికా సహించబోదని రష్యాను, క్యూబాను హెచ్చరించే తీర్మానాన్ని సెనేట్ నేడు ఆమోదించింది.



విజయవాడ పుర పాలకసంఘం

కాంగ్రెసు అభ్యర్థి నిర్ణయం.

పట్టణ కాంగ్రెసు అసంతృప్తి

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

విజయవాడ, సెప్టెంబరు 20 ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య యీరోజు విజయవాడలో విలేకరులతో మాట్లాడుతూ, యీ పట్టణ పురపాలకసంఘం కాంగ్రెసు అభ్యర్థిగా శ్రీ ఖుద్దూస్‌ను ఎన్నుకోవాలని పంతకం చేసే అవకాశం ఇవ్వడంయూపే ఈ అభ్యర్థి విషయమై ఎన్నికయిన కౌన్సిలర్ల అభిప్రాయాన్ని తెలిసికొనుంటా శ్రీ బ్రహ్మయ్య ఏకాభిప్రాయాన్ని నిర్ణయానికి వచ్చినట్లు భావించినందువలన విజయవాడ పట్టణ కాంగ్రెస్ ప్రతినిధి నేడు 'ఆంధ్రపత్రిక ప్రతినిధి'కి ఇంటర్వ్యూలో తెలిపారు.

నేడు శ్రీ ఎం ఆర్ అప్పారావు శ్రీ అబ్బాటి వెంకట్రామయ్య కలిసి చేసిన నిర్ణయం విషయమై పట్టణ కాంగ్రెస్‌తో అసలు సంప్రదించనే లేదనీ, కాబట్టి చేసిన నిర్ణయంలో తిరుగు పంబంధంలేదనీ ఒక ప్రశ్నకు జవాబు ఇచ్చారు.

చైర్మన్ పదవికి అభ్యర్థి పేరు ఖుద్దూసు మూడులో జాబితా మందుగానే బహిరంగపెట్టడంవల్ల రెండో రెండు పట్టణ మెజారిటీగల కాంగ్రెసుకు అధ్రేయస్కరంకాదనీ, ఇందువల్ల ప్రతికక్షులకు అధిక అవకాశాన్ని చేకులూరీయిచ్చినట్లే అవుతాందనీ మరో ప్రశ్నకు ఎదురుదాడంగా చెప్పారు కాంగ్రెస్ పార్టీకి కొద్దిపోరిగ మెజారిటీ లేనందున చైర్మన్ అభ్యర్థి విషయంలో ఎంతో జాగ్రత్త వహించవలసి వున్నదనీ, కాని అత్యంత ఆశ్చర్యకరమైన వాతావరణంలో మెజారిటీ అభిప్రాయాన్ని మన్నించామని ఆ రీతి నిర్ణయం చేయడం సమంచితంకాదంటూ, ముఖ్యమంత్రిని ఎన్నుకోవడంలో పెద్దలు మైనారిటీ అభిప్రాయాన్ని మన్నించిన సంఘటనలను పేర్కొన్నారు

నేడు కౌన్సిలర్లకు అందజేసిన జాబితాపై యీరోజు కే.డీ.లో శ్రీ బ్రహ్మయ్యసంతకం ఉండడం ఆశ్చర్యకరంగా ఉన్నదంటూ, ఆయన తిరస్కరించడంలోఉండగా ఈ అదేశం అందడంలో ఏదో తెరవెనుక కథజరిగినట్లు కనుపిస్తోందన్నారు అభ్యర్థిని నిర్ణయించి కౌన్సిలరకు అజెండాలిచ్చే హక్కును శ్రీ బ్రహ్మయ్య ప్రదేశ్ కాంగ్రెస్ ప్రతినిధికియిస్తే ఆ ప్రతినిధి సంతకంతోనే అదేశం అందాలి కాని శ్రీ బ్రహ్మయ్య నేరుగా కాదన్నారు

ఈ విషయంలో పట్టణ కాంగ్రెస్ పాత్రను గురించిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ యిలా అన్నారు "ఈనిర్ణయంలో మాకు ఎంతమాత్రం సంబంధం లేదు. నిర్ణయం చేసేముందు పట్టణ కాంగ్రెస్ సంఘంతో సంప్రదించడం ఆచారం కాని నేడు దీనిని మంత్రులు పాటించలేదు మరో విషయంఏమంటే- యీఆదేశ పత్రాలను కౌన్సిలర్లకు ఒక గంటసేపుంచి తిరిగి, విడివిడిగా అందజేశారు అసలు పట్టణ కాంగ్రెస్ ఏర్పాటుచేసిన సమావేశంలో ఈపత్రాలనిస్తే, కౌన్సిలర్లలో క్రమశిక్షణగల పట్టణ కాంగ్రెస్ బాధ్యతని వహిస్తుందని నేడు యీరీతిగా మాకు బాధ్యతలేదు, ఎవరు బాధ్యతవహిస్తారో మాకు తెలియదు"

మశూచి నిర్మూలనకు రు 95 లక్షలు

రాష్ట్ర ప్రభుత్వంచే మంటూరు

హైదరాబాదు, సెప్టెంబరు 20 తృతీయ ప్రణాళికాకాలంలో రాష్ట్రంలో మశూచి నిర్మూలనకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము రు 95 లక్షలు మంజూరు చేసింది

వెంటనే గుంటూరు, తూర్పుగోదావరి, నెల్లూరు, హైదరాబాద్, నల్గొండ జిల్లాలలో ఇంటింటికి వెళ్లి టీకాలు వేసేందుకు, టీకాలు వేసుకోవలసిందని ప్రచారము చేసేందుకు రేడియోనిట్ల సిబ్బందిని రాష్ట్రప్రభుత్వము మంజూరు చేసింది.

ఒక్కొక్క యూనిట్‌లో ఒక హెల్త్ ఆఫీసరు, పశోయ వైద్యుని ప్రతిపత్తి గల ఉద్యోగి, ఆరోగ్యాన్ని గూర్చి బోధించేవారు ఇద్దరు, 18 మంది పెయిడ్ ఇన్‌స్పెక్టరు 60 మందివాక్సినేటర్లు, 20 మంది గణకులు వుంటారు

డాలర్‌ను బలంగా ఉంచేందుకు చర్యలు

కెనెడీ హామీ: వాడకంపై నిర్బంధాలు లేవని ప్రకటన

వాషింగ్టన్, సెప్టెంబరు 20 డాలర్ బలంగా వుంచేందుకు వీలయిన పనులిక్కడ మయిన చర్యలన్నీ అమెరికా తీసుకుంటూనే వున్నదని అంతర్జాతీయ ద్రవ్యనిధి, ప్రపంచ బ్యాంకుల వారికి పనివేకంలో ప్రసంగిస్తూ అమెరికా అధ్యక్షులు శ్రీ కెనెడీ హామీనిచ్చారు

"డాలర్‌ను బంగారంలోకి పూర్తిగా మార్చడానికి వీలుగా చర్యలు తీసుకుంటున్నాము మూసివున్న బంగారం, పరపతి నిధులతో ఈ హామీని అమలుచేయదలచాం డాలరు నిధి ప్రతిదేశానికి అవసరం మేము ఇక్కడి అమెరికాలో డాలరుగురించి చర్చించుకోవాల్సిన పని లేదు అది మూడాతీయ కరెన్సీకు త్రిమేకాదు-అంతర్జాతీయ కరెన్సీ అయింది అంతర్జాతీయ చెల్లింపుల వ్యవస్థలో అది బంగారానికి ప్రత్యామ్నాయమని చెప్పగాంచింది"

"డాలరు వాడకంపై నిర్బంధాలు విధించడంద్వారా దానివిలువను ఎవిధంగాను అమెరికా తగ్గించలేదు పైగా అమెరికన్ వస్తువులకు డాలరు పరిమితి కూడా పెట్టలేదు వాణిజ్యంలో ఉదారవిధానం అనుసరిస్తున్నది మిత్రులకు మిత్రకార్యాలకు డాలర్లు బంగారం ఇచ్చి వారి ఆర్థికవ్యవస్థల, స్వాతంత్ర్యాల రక్షణకు తోడ్పడుతున్నది"

"ఇదంతా మేము ఇష్టపూర్వకంగానే చేస్తున్నాం ఏ ఇతరదేశము, కరెన్సీ, ఇట్టి బాధ్యతలు తెలిసివుండలేదు. అయితే మేము వోక్కరమే వారిని ధిక్కరించలేము" అని వివరించారు

అరబ్ రిపబ్లిక్ ఆర్థికమంత్రి శ్రీ అబ్దుల్ మోనిం-ఎల్-కైసునీ మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న దేశాలు ఎదుర్కొంటున్న జవాబుదారుతనం, విధులు, సాంకేతికవిద్య వగైరా సమస్యలను వివరించారు. విదేశీ వాణిజ్యం పడిపోవడం అర్థికకూటాల అవతరణ, ప్రస్తావించారు. పారిశ్రామిక దేశాలు ఈ మూడవ స్వతంత్రదేశాలపట పక్షపాత ఇతరి సవలంబిస్తున్నారని, పారిశ్రామిక దేశాలతోనే లాభాదేవిలు జరుపుకుంటున్నారని విమర్శించారు

నిధి బ్యాంకు వారికి సహకారం ముఖ్య ఫలితమే ఈ ప్రకటన అని అమెరికా అర్థికశాఖ ప్రతినిధి అన్నారు ద్రవ్య వ్యవస్థను భద్రపరచడం అంటే అర్థం ప్రస్తుతపు పేర్పాట్లపట్ల ఆందోళన పెల్లడించడం కాదన్నారు.

అర్జెంటీనాలో తిరుగుబాటు

ఎదురుదెబ్బకు ప్రభుత్వ సేనలు సమాయత్తం

బ్యూనస్ ఎయిర్స్, సెప్టెంబర్ 20 ఈ సమీపాన కాంకోర్డియాలో పారిపోతున్న తిరుగుబాటు, ఉన్న పైనికాధికారులు లేవదీసిన తిరుగుబాటు అణచడానికి ప్రభుత్వం సర్వసన్నాహాలు చేసింది అర్జెంటీనా అధ్యక్షుడు శ్రీ హోసేమారియా గైడో సర్వసైన్యాధిపత్యాన్ని స్వీకరించారు

తిరుగుబాటుదార్లకు లొంగిపోవలసిందిగా శ్రీ గైడో అధ్యక్షుడు పంపిన గడువు రాత్రి 9 గంటలలో తీరిపోయింది. తాము లొంగేదీలేదని తిరుగుబాటు నేతలు ప్రకటించారు

ఈలోగా తిరుగుబాటు జాయకపడు జనరల్ జావాడ్ కౌన్సిల్ ఒంగానియా తన పైనికమంత్రిమండలిత్రోసివేసి, ప్రభుత్వ అధ్యక్షుడు పై దర్పలకోసం వచ్చాడు

పైన్యంలో అశేకదళాలు ప్రభుత్వానికి విధేయత ప్రకటించినట్లు రక్షణ మంత్రిత్వశాఖ ప్రకటించింది

బ్యూనస్ ఎయిర్స్‌కు అందుతున్న వార్తలనుబట్టి 70000 మంది అర్జీంట్లు, పైనికులు ప్రభుత్వానికి అండగా నిలవనట్టు తెలిసింది

అయితే రాష్ట్రాలలోమటుకు చాలా పైనికదళాలు తిరుగుబాటు జాయకపడినే దుద్దుగా ఉన్నట్లు తెలిసింది

డాలరు వాడకంపై నిర్బంధాలు లేవు

అమెరికా ఆర్థికశాఖ ప్రకటన

వాషింగ్టన్, సెప్టెంబరు 20 డాలరు వాడకంపై నిర్బంధాలు విధించడం ద్వారా దానివిలువను ఎవిధంగాను అమెరికా తగ్గించలేదు పైగా అమెరికన్ వస్తువులకు డాలరు పరిమితి కూడా పెట్టలేదు వాణిజ్యంలో ఉదారవిధానం అనుసరిస్తున్నది మిత్రులకు మిత్రకార్యాలకు డాలర్లు బంగారం ఇచ్చి వారి ఆర్థికవ్యవస్థల, స్వాతంత్ర్యాల రక్షణకు తోడ్పడుతున్నది"

"ఇదంతా మేము ఇష్టపూర్వకంగానే చేస్తున్నాం ఏ ఇతరదేశము, కరెన్సీ, ఇట్టి బాధ్యతలు తెలిసివుండలేదు. అయితే మేము వోక్కరమే వారిని ధిక్కరించలేము" అని వివరించారు

అరబ్ రిపబ్లిక్ ఆర్థికమంత్రి శ్రీ అబ్దుల్ మోనిం-ఎల్-కైసునీ మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న దేశాలు ఎదుర్కొంటున్న జవాబుదారుతనం, విధులు, సాంకేతికవిద్య వగైరా సమస్యలను వివరించారు. విదేశీ వాణిజ్యం పడిపోవడం అర్థికకూటాల అవతరణ, ప్రస్తావించారు. పారిశ్రామిక దేశాలు ఈ మూడవ స్వతంత్రదేశాలపట పక్షపాత ఇతరి సవలంబిస్తున్నారని, పారిశ్రామిక దేశాలతోనే లాభాదేవిలు జరుపుకుంటున్నారని విమర్శించారు

నిధి బ్యాంకు వారికి సహకారం ముఖ్య ఫలితమే ఈ ప్రకటన అని అమెరికా అర్థికశాఖ ప్రతినిధి అన్నారు ద్రవ్య వ్యవస్థను భద్రపరచడం అంటే అర్థం ప్రస్తుతపు పేర్పాట్లపట్ల ఆందోళన పెల్లడించడం కాదన్నారు.

ఖుడమేరు, కొల్లేరు వరదలు.

కృష్ణాజిల్లాలో 50 వేల ఎకరాల పైరు నష్టం

లంకగ్రామాలకు దెబ్బ: నూజివీడు, విజయవాడతాలూకాల్లో చెరువులకుగండ్లు

మంత్రి శ్రీ ఎం ఆర్. అప్పారావు వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) విజయవాడ, సెప్టెంబర్ 21:

వరదలవల్ల కృష్ణాజిల్లాలో పాలాచోట్ల నష్టాలు సంభవించినవి తిరువూరు నూజివీడు విజయవాడల సైనర్ ఇరిగేషన్ చెరువులు, పాలకాలువలు తెగిపోయాయి కైకలూరు తాలూకాలో కొల్లేరు వరప్పును అనుకొనివున్న కొలంగ్రామాలు కొంతవరకు ముంచివేయబడినవి ఒక లంకగ్రామవాసులు తీరు వదలి సురక్షితప్రాంతానికి వెళ్ళిపోయారు కొల్లేరులో వరదల నీటిమట్టము పెరుగుతున్నందున యితర లంకగ్రామాలవాసులను కూడా సురక్షితప్రాంతాలకు చేర్చడానికి ఏర్పాట్లు చేయబడుతున్నవి అని మద్యనిషేధశాఖమంత్రి శ్రీ ఎం ఆర్ అప్పారావు చెప్పారు

మంత్రి శ్రీ ఎం ఆర్. అప్పారావు జిల్లాలో వరదలకు గురయిన ప్రాంతాలలో పర్యటించి నేటి రాత్రి యిక్కడకు వచ్చారు వరదలవల్ల ఏర్పడిన పరిస్థితులను అయన యిలా వివరించారు: "ఖుడమేరు, కొల్లేరు వరప్పు వరదలవల్ల సుడివాడ, కైకలూరుతాలూకాలలో పాలాలు మునిగిపోయాయి కైకలూరు, సుడివాడ, మచిలీపట్నం విజయవాడ కేంద్రాలలో వరద బాధితుల సహాయ సంఘాలు ఏర్పాటు చేయబడినవి నిత్యావశ్యకాలకై వారికి హైస్కూళ్లు చార్టీలలో తలదాచుకునే ఏర్పాట్లు చేసి, అన్నము పెడుతున్నారు

మచిలీపట్నంలో 270 ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నవి విజయవాడ ఆదర్శనగర్ కాలనీలో పాక్షికంగా 700 ఇళ్లు దెబ్బతిన్నవి.

నిన్న కాలువ కొలతలు వరదనీరు పంపివేయబడినవి తెలుసుకునేందుకు నేనే దిగవలసి వచ్చినప్పుడు కాని ఇళ్లకు ఎలాంటి నష్టము సంభవించలేదు 10 వేల ఎకరాల మాగాణి ముంచివేయబడినట్లు తెలియవచ్చింది

శనివారం కాలువకొలతలు యిప్పుడు 20 వేల ఎకరాలకు పైగా ముంచివేయబడినవి ఇప్పుడు కొల్లేటి వరప్పు పొంగుతున్నది ఇందువల్ల మరిగాణి పైర్లు దెబ్బతినవచ్చు మైలవరంవద్ద 6 వేల ఎకరాల పొలము ముంచివేయబడినది

నూజివీడు తాలూకా పణుమూరులో ఒక ప్రాథమిక పాఠశాల భవనం మునిగిపోయింది, 8 మైనర్ ఇరిగేషన్ చెరువులకు గండ్లుపడ్డాయి.

పందిగామ, జగ్గయ్యపేట, తిరువూరు తాలూకాలలో నష్టం సంభవించినట్లు ఏమీ తెలియరాలేదు

జిల్లాలో వరదల నష్టము విషయమై తీవ్ర ఆశ్చర్యమీ జరుపవలసిందిగా కలెక్టరును కోరడమైనది.

మురికినీటి కాల్వలను వెడల్పు చేయవలసిందిగాను, మొత్తం 250 మురికి కాల్వలు, ఇరిగేషన్ కాల్వల మరమ్మతులు వెంటనే చేయించవలసిందిగాను కోరుతూ పాలాచోట్ల కాపు విన్నవించుకున్నారు"

కాపవనర్యులు శ్రీ కామిల అప్పారావు, శ్రీ పమిశేశ్వరరావుగారు మంత్రిని కలుసుకొని కైకలూరు, సుడివాడ తాలూకాలలో సంభవించిన నష్టాన్ని వివరించారు

జిల్లాలో మొత్తంమీద 50 వేల ఎకరాలపైగా పైర్లు బాగా దెబ్బతిన్నవి వరద బాధితులకు ప్రజలు తమ శక్తికొలది సహాయపడుతున్నారు

మచిలీపట్నంలో 270 ఇళ్లు బా

నెల్లూరుజిల్లాకు లాభించేట్లు మద్రాసుకు కృష్ణనీరు సప్లయి

గుల్జారీలాల్ సంఘం సిఫారసుకు నెల్లూరుజిల్లా కాంగ్రెసు నాయకుల సమర్థన

నెల్లూరు, సెప్టెంబరు 21 మద్రాసు నగరానికి త్రాగడానికి అవసరమైన 100 క్యూసెక్కులనీటినికృష్ణానదినుంచి సప్లయి చేయవచ్చని గుల్జారీలాల్ సంఘం చేసిన సిఫారసును సమర్థిస్తూ నెల్లూరు జిల్లా ఎరిపత్తు అధ్యక్షులు శ్రీ ఎన్ చంద్రశేఖరరెడ్డి (నెల్లూరు) గారు నేడొక ప్రకటన చేశారు

కృష్ణా నదీజలాలలో, నెల్లూరు జిల్లాకు, మద్రాసునగరానికి పాటూ కలవని తాము కోరుతున్నదానిలో న్యాయముందని గుల్జారీ సంఘం గుర్తించి సంగు కు వీరు తమ హర్షం ప్రకటించారు

మద్రాసునగరానికి అవసరమైన నీరు వ్యర్థపోవని (మూడు క్యూసెక్కులు) ఇకనేడను కవరులలో చెప్పుకోవాలంటే సు 00 ఎకరాలకు పారుచేయడానికి ఈ నీరు సరిపోతుందంటూ కూడా వీరు తమ ప్రకటనలో వివరించు ఇలా అన్నారు

"జాతీయ శ్రేయస్సు దృష్ట్యా మనమందరమూ మద్రాసు నగరంలో త్రాగడానికి అవసరమైన ఈ మాత్రపు పరిమితమైన మొత్తం నీటిని కృష్ణా నదినుంచి తరలించడాన్ని మేము హృదయపూర్వకంగా అమోదిస్తున్నాము"

"కృష్ణా నదినుంచి మద్రాసు నగరానికి నీటిని తరలించడానికి ప్రతిపాదన ఏ తమా కంగా కార్యరూపానికి రాకపోయినా కూడా దీనికి పరిశీలనలు జరిగాయి కృష్ణా, గోదావరి నదీజలాల వినియోగానికి సంబంధించిన పెక్కు పథకాలను పరిశీలించిన ఖోసా సంఘం వారు కూడా 1951 లో సిద్ధపరచిన కృష్ణా-పెన్నార్ పథకంద్వారా కృష్ణానదినీటిని సప్లయి చేయడంద్వారా మద్రాసు నగరానికి నీటిసప్లయి సమస్యను పరిష్కరించవచ్చునని సూచించారు అంతేకాదు కృష్ణానదీజలాలద్వారా నెల్లూరు జిల్లాలో పెన్నార్ నదికి దక్షిణంగానూ, ఉత్తరంగానూ, కేవలం వరధారంమీదనున్న చెరువులకింద పారు అవుతున్న ప్రాంతాలకు, అకేమంగా వున్న నీటి ఘోషణకు, చిత్తూరు జిల్లా ఆ కాళహస్తి, సత్యవేడు తాలూకా ప్రాంతాలకు ఇరిగేషను వసరలు కలిగించడమేగాక అభిప్రాయాన్ని వ్యక్తం చేసివున్నారు

"అదిలో కృష్ణా-పెన్నార్, ప్రాజెక్టు సు 120 కోట్ల ఖర్చుతో కృష్ణానది నుంచి 800 కిలోమీటర్ల ఘనపుటడుగుల నీటితో 21 లక్షల ఎకరాలకు పారు కాల్యాలు కలిగించాలని ఉద్దేశించారు కాని ప్రస్తుత పరిస్థితులలో అంత బృహత్తర పథకం అవసరం లేదు దానిలో పాలు పంచుకు ఖర్చుకాల విధంగా మార్పుచెసిన పక్షమైతే పరిపాలించవచ్చు గుల్జారీ సంఘం సూచించిన విధంగా పెన్నానదిద్వారా కృష్ణా నదీ జలాలను మద్రాసు నగరానికి అందించే పథకం అమలు జరిగితే, కింది విధంగా కృష్ణా నదినుంచి 175 కిలోమీటర్ల ఘనపుటడుగుల నీటిని పెన్నద్వారా తరలించగల చిన్నతరహా కృష్ణా-పెన్నార్ పథకం అయితే పరిపాలించవచ్చు.

(1) కృష్ణా-పెన్నారు లింకుకాల్వ దీని కనీస ప్రవాహాన్ని 22 000 క్యూసెక్కులు పొడవు నూరు మైళ్లు కృష్ణా పెన్నానదీ లోయలను విడదీస్తున్న మిట్టకొండలను దిగువ భాగంలోతొలిచి ఈ కాల్వ త్రవ్వాలి దేంపేట అవుట్ట నిష్పలవాసు, కుందేరులమీదుగా ఈ కాల్వను నడపాలి (2) పోమలిలదగర 100 అడుగులతో పు ఎత్తులో పెన్నానదికి ఒకఅవుట్ట నిర్మాణం రేజర్వాయరు నిర్మాణం (3) సోమశిలకు అవుట్టకు దిగువన 3/4 మైలుల ఒక ఎక్స్ ట్రాలేదిని నిర్మాణం ఈ ట్రాలేజలో నదీ నుంచి అయిదు అడుగుల ఎత్తున వైరీ వుండాలి దీనిద్వారా మద్రాసు కాల్వకు, పెన్నకాల్వకు నీటినిపట్టాలి (4) పెన్నపికప్ ట్రాలేజికి ఎగువనుంచి మద్రాసు కాల్వకు ప్రారంభించి 150 మైళ్లదూరం తీసుకుపోయి పూండి రిజర్వాయరులో కలపాలి ఈ కాల్వ కింద నెల్లూరు దక్షిణ తాలూకాలలో పెన్నకు దక్షిణంగావున్నభూములు చిత్తూరు జిల్లాలో చిత్తూరు, కాళహస్తి తాలూకా భూములు, చెంగల్పట్టు జిల్లాలోని పొన్నేరి తాలూకా భూములు దాదాపు 720 చెల ఎకరాలవరకు పారుచేయించాలి (5) పోమలిల పికప్ ట్రాలేజికి ఎగువనుంచి పెన్న ఉత్తర కాల్వను ప్రారంభించి 115 మైళ్లు తీసుకుపోయి చిరవకు ముసినదిలో కలపాలి దీనికింద ఉత్తర నెల్లూరు జిల్లాలోని 487 చెల ఎకరాలు పారుకావాలి ఇలా ఈపథకం అమలుజరిగినప్పుడు, నిరంతరం దుర్భిక్షానికి గురి అవుతూవుండే నెల్లూరుజిల్లాకు ఇది వరప్రసాదం కాగలదు

"దురదృష్టవశాత్తు నెలూరు జిల్లా పురోగతి దుర్భిక్షానికి గురిఅయి, క్షామ కిడిగా మారుతూవుంది పెన్న నదిమీద నెలూరు డెల్టాకు సహాయకారిగా లేదు పెన్నదిలో ప్రవాహం వల్పం పరిమితంగా నీటిని నిల్వచేసే పథకానికి కూడా అనువుగాలేదు ఈ నది పశ్చిమ ప్రవాహం 65 కిలోమీటర్ల ఘనపుటడుగులు కనక నెలూరు జిల్లాలో పాడు భూకంపాలు పెంచాలంటే కృష్ణా నదీ జలాలను పైకి తరలించడం మినహా మరి మార్గం లేదు

"కృష్ణానది లోయలో దిగువనున్న నెల్లూరు జిల్లాకు కూడా కృష్ణా నదీ జలాలమీద సహజమైన హక్కు వుంది దీని నెత్తగా కాదనలేరు పెక్కుమంది ఇంజనీర్లు ఖోస్లా కమిటీ కూడా దీనిని అంగీకరించింది కృష్ణా పెన్నార్ తూర్పు, పశ్చిమ కాల్వలద్వారా నెల్లూరు జిల్లాను కేవలం నెల్లూరు చిత్తూరు జిల్లాలు మాత్రమే కాక రాయలసీమలోని కడప కర్నూలు జిల్లాలకు కూడా లాభిస్తుంది

"అగికాక కృష్ణా-దిగువ లభించే పుష్కలమైన నీటిలో సూ టి కి 90 వంతులు నిరుపయోగంగా ఇప్పుడు సముద్రం పాలు అవుతున్నాయి వాటిలో కొంత భాగాన్ని మాత్రమే తరలించడానికి ఈ పథకం ఉద్దేశించారు పెన్ననది స్థితి కూడా ఇలాగేవుంది ఆ నదీజలాలలో నూటికి పాతికవంతులు మాత్రమే ఇప్పుడు ఉపయోగంలో ఉన్నాయి ఈ పరిస్థితులలో పైన వివరించిన ఎత్తం పొంగితికంగా కొద్దిపరిమితమైన ప్రయోజనకరమైనది అవుతుంది ఇదివరకు పెన్నార్ పథకం అమలు జరిపినప్పుడు, ప్రస్తుతం పండల కొలది చెరువులకింద పారుతున్న 7 లక్షల ఎకరాలకు లభిస్తున్న నీటిని నిలుపుకోవచ్చు అంతేకాదు, పశ్చిమకి నీటిసప్లయి జరుపుకోవచ్చు దీని వల్ల నెల్లూరు, చిత్తూరుజిల్లాలలోని తూర్పుమండలాలలో మంచిపంటలు పండడమే కాక, పీలేరుబట్టి రెండవ పంటను, మూడవపంటను కూడా పండించుకోవచ్చు దీనివల్ల దక్షిణాదిన ఆహారధాన్యాలలో స్వయంసమృద్ధిని సాధించవచ్చు చిరకాల సమస్యగానున్న మద్రాసునగరానికి మంచినీటి సప్లయిని శాశ్వతంగా పరిష్కరించవచ్చు

"కనక నే తూర్పుకం అమలును గురించి మాకుగల అభిప్రాయాలతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏకీభవించగలదనే ఆశిస్తున్నాము గుల్జారీలాల్ సంఘంవారు సూచించి చెప్పినట్లు పథకాన్ని మార్చినట్లయితే మేము సమర్థించివున్నామని గూడా ఈ సందర్భంలో చెప్పవలసి వుంది కనక నే కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు మా వాదనను అంగీకరించి, మేము సూచించిన పథకాన్ని అమలు జరపగలవని ఆశిస్తున్నాము"

కాంగో-కటాంగా చర్చలు ప్రారంభం

సాయుధ పోరాటంలో 41 మంది సైనికుల మృతి

ఎలిజబెత్‌విల్లే, సెప్టెంబరు 19

కటాంగాను కాంగోతో తిరిగి కలిపేందుకు ఇక్కడ ఉభయ ప్రభుత్వాల మధ్య సమితి ఆధ్వర్యంలో చర్చలు ప్రారంభమైనవని కటాంగా ప్రతినిధి నేడు చెప్పారు కేంద్ర ప్రభుత్వ ప్రతినిధి బదాకి విద్యాశాఖ మంత్రి శ్రీ జోసెఫ్ కలూలా నాయకత్వం వహిస్తున్నారు కటంగా ప్రతినిధులలో మంత్రులెవరూ లేరు

ఉత్తర కటాంగాలోని కకాంగో మీదుగా కాంగో కేంద్ర ప్రభుత్వం జరిపిన దాడి ఫలితంగా వారిలో నే 41 మంది మరణించారని, ఇద్దరు కటాంగా సైన్యం గాయపడ్డారని కటంగా ప్రభుత్వ ప్రతినిధి ఒకరు చెప్పారు వీరూ పరిస్థితుల నీటినుంచి 12 మైళ్ళదూరం నందుకు చొచ్చుకు వచ్చి 1000 మంది కాంగో సైనికులు, బలూబాలు, తిమ చేశారని ఆరోపించారు వీరో ఎవరి ఆధీనంలోవుంటే వారికి ఎలిజబెత్‌విల్లే ప్రధాన రహదారి కలిగివుంది మ్యూదూరం 200 మైళ్ళ

ఎ నోనోమంచి బోట్ల మీదుగా దక్షిణానికి మరో పెద్ద సైనిక విమానం వ్రాసుకుపోస్తోందని వెల్లడించారు మరోపారి బలాబలాల పరీక్ష జరిగేట్లున్నదని చెప్పారు

సైన్యాల సంచలనం వార్తలో అంతగా నిజంలేదని సమితి అధికారి లియొపాల్డ్‌విల్లే లో అన్నారు

కాంగోలో సమితి విమానం కూల్పివేత

సమితి, న్యూయార్క్, సెప్టెంబర్ 20 నేడు 10 మంది నీగ్రో జాతీయులతోవున్న సమితి డకోటా విమానం కటాంగాలోని కమురుంబా గ్రామం సమీపంలో కాల్చివేయబడిందని సమితి ప్రకటించింది

కమీషనరు పుత్రరంగా నిలచివున్న కాంగో జాతీయ సేనాదళాలు సమితి డకోటా విమానంపై కాల్పులు జరిపి కిందికి కూల్చివేశాయి ఎలిజబెత్‌విల్లేలోని కటాంగాబలాలు నిల్చడి చేశారు విమానం కాంగో జాతీయసేనా విడిది ప్రాంతంలో పడినట్టు విమానంలోనివారు ఎవరెవరు ప్రాణాలతో పడ్డారేమో తెలియలేదని తెల్పారు

రవాణా విద్యుత్ పథకాలకు ఆదనపు కేటాయింపులు

శ్రీ నందా వివరణ. వ్యాపారరంగంలో విద్యుదుత్పత్తికి అనుమతి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20 తృతీయ పంచవర్ష ప్రణాళికలో రవాణా, విద్యుచ్ఛక్తి పదుపాయాలకు ఉన్నంతలో ఆదనపు కేటాయింపులు జరిగాయని ప్రణాళికాసంఘం ఉపాధ్యక్షుడు శ్రీ గుల్జారీలాల్ నందా నేడు ఇక్కడ భారత వాణిజ్య, పారిశ్రామిక సంస్థల సమాఖ్య మహాసభను ప్రారంభిస్తూ తెలియజేశారు

తృతీయ ప్రణాళిక ప్రగతికి అంతరాయం కలిగిస్తున్న రవాణా విద్యుచ్ఛక్తి పదుపాయాల కొరతను గూర్చి మహాసభ మూడురోజులపాటు చర్చిస్తుంది మంత్రులు ప్రణాళికాసంఘ సభ్యులు ప్రముఖ పారిశ్రామిక వేత్తలు మహాసభకు హాజరయ్యారు

తృతీయ ప్రణాళికలో చేసిన అదనపు కేటాయింపులవల్ల రవాణా విద్యుచ్ఛక్తి పదుపాయాల కొరతను గూర్చి మహాసభ మూడురోజులపాటు చర్చిస్తుంది మంత్రులు ప్రణాళికాసంఘ సభ్యులు ప్రముఖ పారిశ్రామిక వేత్తలు మహాసభకు హాజరయ్యారు

తృతీయ ప్రణాళికలో చేసిన అదనపు కేటాయింపులవల్ల రవాణా విద్యుచ్ఛక్తి పదుపాయాల పరిస్థితి కొంతవరకు మెరుగుపడుతుందని ఆశిస్తున్నారు కాని ప్రస్తుత పరిస్థితి ఆందోళనకరంగానే వుంటుందని ఆయన అన్నారు

ప్రభుత్వం పరిశీలించగలదనీ ఇటీవల మంజూరు అయిన పథకాలలో వ్యాపారరంగం పథకాలు కూడా కొన్ని కలవనీ చెప్పారు

మహాసభ నేడు మూడు ఉపసంఘాలను ఏర్పాటుచేసింది వీటిలో ఒకటి కార్మికవాణా సూర్చీ, మరొకటి రోడ్డు, నౌకారవాణాసూర్చీ మూడవది విద్యుచ్ఛక్తి కొరతను సూర్చి పరిశీలన జరుపుతాయి మూడు సంఘాలు శని వారంనాడు తమ నివేదికలను అందజేస్తాయి విద్యుచ్ఛక్తి రవాణా కొరతలను తీర్చడానికి మహాసభ అప్పుడు సూచనలు స్తూ తీర్మానాలు అమోదిస్తుంది

రాజమండ్రి వీధులు కొన్ని జలమయం

రాజమండ్రి (ఆంధ్రపత్రిక) విలేకరి యిలా వ్రాస్తున్నారు "గోదావరిలో నీటిమట్టం చాలా వెమ్మదిగా పెరుగుతున్నది నేటి ఉదయం 11 గంటలకు సర్వేశ్వరం అవుట్టపై నీటిమట్టం 15 9 అడుగులు కాగా రైల్వే బ్రిడ్జిదగ్గర 62 అడుగులను చేరుకుంటున్నది

అవసరమైతే వరదబాధితులకు ఆహార వైద్యాది సహాయం చేసే విషయమై జిల్లా కలెక్టరు డా॥ రామ, కేసా అధికారులు ఆపధికారులు కలుసుకొని సంప్రదించారు భద్రాచలం వద్దనీటిమట్టములలా గేవుందని, రాత్రికి 16 5 అడుగులవరకు పెరగవచ్చని సదీకస్వర్వేటర్ శ్రీ ఫ్రెడరిక్ మోసెస్ తెలియజేశారు

రాజమండ్రి పట్టణంలో శేషయ్య మెట్ట వీధి వాసీలు నిలిచి జలమయం గావుంద అకేవిధంగా అల్కాట్ గార్డెన్స్ కుమ్మలావీధులు, అర్యాపురం సెంటర్ వీధి జలమయంగావున్నవి వీరి కుటుంబాలవారికి ప్రభుత్వబాలికల సెకండరీ పాఠశాలలో నివాసంకల్పించి సహాయం చేయడమైనది

శ్రీ లాల్ బహదూర్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 21 — శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేటి మధ్యాహ్నం ట్రివేండ్రంనుండి ఇక్కడికి తిరిగివచ్చారు

కామన్‌వెల్త్ ప్రధాన మంత్రుల చర్చలు ప్రయోజనకరం

నెహ్రూ వ్యాఖ్య విశ్వప్రాతిపదికపై వాణిజ్యపు ఏర్పాట్లకు విజ్ఞప్తి కాశ్మీర్, చైనాసమస్యలప్రస్తావన

లండన్, సెప్టెంబర్ 20 ఘాన్సుకు పయనమై వెళ్ళేముందు భారత ప్రధాని శ్రీ నెహ్రూ "ఇండియా హౌస్"లో పత్రికా ప్రతినిధులతో గోష్ఠిజరుపుతూ కామన్‌వెల్తు ప్రధాన మంత్రుల మహాసభ ప్రయోజనకరమైన కార్యాన్ని నిర్వహించిందని, మహాసభవల్ల కొంత మేలు జరిగిందని అన్నారు

కొన్ని పరిస్థితులలో కొన్ని పరిణామాలే సంభవించి వుంటే కామన్వెల్తు బలహీనపడి వుండేదని, ప్రస్తుతం అట్టిది జరగలేదని భారతి ప్రధాని వివరించారు

విశ్వరాజ్య సమితికి చెందిన అరిక్, పాంఘీక మండలి సూచించిన ప్రకారం త్వరలోనే ప్రపంచ వాణిజ్యమహాసభ జరిగడం మంచిదనే అభిప్రాయాన్ని శ్రీ నెహ్రూ వ్యక్తపరిచారు.

మరోజట్లో ప్రతిదానికి అవిభాజ్య సంబంధం వున్నదంటూ వాణిజ్య విషయ దృష్టితో నౌక ప్రపంచవాణిజ్య దృష్టితో ఏర్పాటు అలోచించదగునని పలువురు యిచ్చారుకూడా

భారత్ ఎగుమతులు

కామన్వెల్తు అధినాయక సమావేశం సంతరం వెలువడిన సమష్టి ప్రకటన తమ సమష్టి అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నదన్నారు

ఎగుమతులపైనే ఆర్థికాభివృద్ధి కృషి ఆధారపడి వున్నందున భారత్ తన ఎగుమతులను గురించి ఆందోళన పెందుతున్నదని పునరుద్ఘాటించారు

బిరోపా సమిష్టి విపణిలో బ్రిటన్ చేరడంవల్ల కామన్వెల్తు పతిష్ఠ మారుతుందా, ఒకటికాక మారుతుందా? అని ఒక విలేకరి ప్రశ్నించగా రెండవ ప్రమాదానికి అవకాశాలు వున్నవన్నారు కామన్వెల్తు తీరయోక్క అభ్యుదయానికాక విశ్వశ్రేయస్సుకుకూడా పాటుపడుతూ వున్నదన్నారు

సమష్టి విపణిలో ప్రస్తుతం సభ్యత్వం పొందివున్న ఆరు రాజ్యాలలోను భారత్ వాణిజ్యం ఇటీవల వృద్ధిచెందిందని ఇటీవల బ్రస్సెల్స్‌లో భారత్ ప్రతినిధికి ఆ రాజ్యాలవారికి జరిగిన సంప్రతింపుల ఫలితంగా బిరోపాతో భారతి వాణిజ్యం యింకా పెంపొందగలదని అర్థిస్తున్నానని ఒక ప్రశ్నకు సమాధానమిచ్చారు

అయూబ్ సూచన ప్రయోజనకరంకాదు

కామన్‌వెల్త్ రాజ్యాల, బిరోపా సమష్టి విపణిరాజ్యాల అధినాయకసమావేశం జరగాలనే పాక్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ సూచన గురించి శ్రీ నెహ్రూ ప్రస్తావించి బ్రిటన్ ప్రతినిధి శ్రీ ఎడ్వర్డ్ హీత్ బ్రస్సెల్స్‌లో విపణి చర్చలు జరుపుతున్నప్పుడు కామన్‌వెల్త్ రాజ్యాలు అయనతో సమష్టి విపణిలో రాజ్యాలతను పన్నిమితి సంబంధాలు పెట్టుకొనివున్నవని అందుచేత యిప్పుడు తీరిగి అధినాయక సమావేశం వల్ల ప్రయోజనం వుండదని శ్రీ నెహ్రూ వ్యాఖ్యానించారు

పుదుచ్చేరి, అల్జీరియా సమస్యల పరిష్కారం

ఇంకొక ప్రశ్నకు శ్రీ నెహ్రూ బదులుచెబుతూ తానిప్పుడు పారిస్‌లో వున్నానని సమష్టి విపణి సమస్యకు ఎట్టి సంబంధంలేదని, కాలం సంతర్పక్రాలక్రమేణ తనకొకవారి ప్రధాన్య సందర్శించాలని నిర్ణయమైనదని, పుదుచ్చేరి, అల్జీరియా సమస్యల పరిష్కార సందర్భంలో ఫ్రెంచి అధ్యక్షుడు డిగాల్ మరి తాను అభినందించదలచానని, అయితే ఇతర అంశాలుకూడా తమ చర్చలలో రావడం సహజంకాకపోదనీ అన్నారు

జర్మనీ సమస్య

బాహ్యవిశాలు గ్రహించి జర్మనీ సమస్యను ఎంత త్వరితంగా పరిష్కరిస్తే ప్రపంచానికి అంత మేలు అనే అభిప్రాయాన్ని శ్రీ నెహ్రూ ఇదే గోష్ఠి సందర్భంలో వ్యక్తపరిచారు

పశ్చిమ జర్మనీ, తూర్పుజర్మనీ ప్రస్తుతము ఒకరిపట్ల మరొకరు ప్రదర్శిస్తున్న వైఖరి సమంజసంకాదన్నారు

నాగరాష్ట్రంపట్ల చైనా వైఖరి

సిక్కిం, భూటాన్, నాగజాతి ప్రాంతాలను తమవైపుకు త్రిప్పుకొడానికి చైనా యత్నిస్తున్నదని ఒక బ్రిటన్ పాత్రికేయుడు వ్యాఖ్య గురించి ఒక విలేకరి ప్రశ్నించగా భూటాన్, సిక్కింలతో భారత్ ప్రత్యేక సంబంధాలను చైనా గుర్తించిందని, అయితే మున్ముందు చైనా ఎట్టి కవరి అవలంబించగలదో తాను చెప్పలేనని అన్నారు నాగజాతి ప్రాంతం భారతీ రాష్ట్రాలలో ఒకటై వున్నదన్నారు

కాంగో, లావోస్ సమస్యలు

మరికొన్ని సమస్యలపై శ్రీ నెహ్రూ వెలిబుచ్చిన అభిప్రాయాలివి

కాంగో కాంగో సమస్యా పరిష్కారానికి విశ్వరాజ్యసమితి రూపొందించిన పథకం విజయవంతం కాగల దనే ప్రధానమంత్రులు అభిప్రాయపడ్డారు పరి వలే సమస్యకూడా ఇదే అభిప్రాయం కలిగివున్నారు

లావోస్ లావోస్, వియత్ నామ్‌ల లోని అంతర్జాతీయ యుద్ధవిరమణ సంఘం తన విధానాలను పక్షపాతంగా నిర్వహిస్తున్నది అయితే దాని ఖర్చులకే డబ్బు లేకుండా పున్నది చెనీవా మహాసభ అధ్యక్షులు తమ అర్థిక బలగులు కలుగకేయగలవని కొంటామన్నారు

కాశ్మీర్ పాకిస్తాన్‌లు

కాశ్మీర్, పాకిస్తాన్‌లు పాకిస్తాన్‌తో మైత్రీ పూర్వకమైన సహకారయుతమైన సంబంధాలను భారత్ కాశ్మీర్‌తో నున్నది దేశవిభజనానంతరం భారత్, పాకిస్తాన్‌ల ప్రజల మధ్య విద్వేషాలు పూర్తిగా నశించినవి అయితే రాజకీయరంగంలో అట్టిది సంభవించలేదు

దృక్పథాలలో భేదంవల్ల కాశ్మీర్ సమస్య ఉద్భవించింది

కాశ్మీర్‌లో ముస్లిం జనాభా అధికం కాబట్టి అది తమకు చెందాలని పాకిస్తాన్ వాదం ద్విజాతి సిద్ధాంతానికి మేము అంగీకరించం

మతాతీతరాజ్యమైన భారత్ ఇందుకు అంగీకరిస్తే భారత్‌లోని విదుర్లోట్టు ముస్లిములు గతి పాకిస్తాన్‌లోని 90 లక్షలమంది హిందువులగతి ఏమికాగలదో

భారత్ రాష్ట్రాలలో కాశ్మీర్ ఒకటి అచ్చటి మూడవార్షిక పూర్వత్రికి ఎన్నికలు జరిగినవి ప్రతిష్ఠమ్మ రాష్ట్రాలలో వలె అచ్చట స్వీయప్రభుత్వం వున్నది

చేపల్ అభివృద్ధి కార్యక్రమాలలో నేపాల్‌కు భారత్ సహాయపడుతున్నది ఇప్పటికే కొన్ని అభివృద్ధి ఎత్తకాలు ఆచరణలోవున్నవి కాటి ఆర్థికశాస్త్రజ్ఞత భారత్‌పై వున్నది నేపాల్ పట్ల భారత్ పై మైత్రీ పూర్వకలక్ష్యాలనే కలిగివున్నది

కామన్‌వెల్త్ బిరోపా సమష్టి విపణి ఏర్పాటు భారత్ ఎగుమతులకు ప్రతిబంధకాలు కలుగకేయదని మేము ఆశిస్తున్నాము ఇతర రాజ్యసమ్మేళనాలకంటే కామన్‌వెల్త్ విశిష్టమైనది ఇతర సమ్మేళనాలలో పరిమితులు వున్నవి. అభిప్రాయ భేదాలున్నా కామన్‌వెల్త్ పరిష్కరిస్తుంది పట్టు విడుపులకు, మార్పులకు చేర్పులకు అవకాశం వుండబట్టే కామన్‌వెల్త్ విజయవంతమౌతున్నది కనక నిర్బంధాలు వుంటే ముఖ్యవిభేదాలు వచ్చినప్పుడు చీలిపోవడం జరుగుతూ వుంటుంది బిరోపా సమష్టి విపణిలో బ్రిటన్ చేరడంవల్ల అంతర్జాతీయ రంగంలో ఉద్రిక్తత తగ్గి శాంతి కుదురు అయితే అది అంతా ఆదరణ విధానంపై ఆధారపడివుంటుంది ఎప్పుడో ఒకప్పుడు జర్మనీపై శాంతి ఒప్పందం జరిగి తీరుతుందనే నా ఉద్దేశం

అయూబ్‌తో చర్చలు నెహ్రూ వెల్లడి

ఒకవిలేకరి ప్రశ్నకు శ్రీ నెహ్రూ సమాధానమిస్తూ పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ అయూబ్‌ఖాన్‌తో తాను కాశ్మీర్ గురించి చర్చించవలసిన అవసరం వస్తే అట్టి చర్చలు జరుపుతాను అని అన్నారు

పత్రికా సమావేశం అనంతరం పత్రికా విలేకరులతో మాట్లాడుతూ శ్రీ అయూబ్‌ఖాన్‌తో తాను కాశ్మీర్ గురించి చర్చించవలసిన అవసరం వస్తే అట్టి చర్చలు జరుపుతాను అని అన్నారు

పత్రికా సమావేశంలో ఒక విలేకరి ప్రశ్నకు జవాబిస్తూ దీనిగురించి ఎక్కువగా చెప్పేదేమీ లేదని, అది అంతా వ్యాపారసంబంధమైనదని భారత్‌కు లాభకరమైతే తప్పక

దిగకలదని, అందులో రాజకీయ ధ్యేయ లేదనీ అన్నారు

జంటనగరాలలో వరద బీభత్సం

మొత్తం 17 ప్రాంతాలకు పెద్ద దెబ్బ సహాయం తీరుపై కార్పొరేషన్‌లో విమర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాదు సెప్టెంబరు 20:

రాజధానిలో వర్షాలవల్ల ఏర్పడ్డ వరద పరిస్థితిమూలంగా 17 ప్రాంతాలు బాగా దెబ్బతినిపోయినాయని కార్పొరేషన్ కమిషనర్ శ్రీ లోకనాథం నేడు ప్రకటించారు ఈ దెబ్బతిన్న ప్రాంతాలలో దత్తనగర్ గోల్కొండ సల్లకుంట మారేడ్‌పల్లి వున్నాయని చెప్పారు

వరాలు ప్రారంభమైన దగ్గరనుంచి ఎటువంటి పరిస్థితి ఎదుర్కొనవలసి వచ్చినదో కార్పొరేషన్ యంత్రాంగాన్ని సంసిద్ధంగా వుంచినామని, నగర ఇంజనీరు పాతికిండ లోపారిని ఆ ఇంజనీరీయవలసిందిగా ముందుగా నే నోటీసులు జారీచేశారని, సెప్టెంబరు 16 నుంచి నగరంలోని అన్ని వంతెనల దగ్గర కాపలా ఏర్పాట్లు చేయటం జరిగిందని, ముఖ్యంగా లింగంపల్లి అఫ్జల్‌గంజ్, సత్యనగర్, అశోక్‌నగర్ వంతెనలదగ్గర గట్టి బందోబస్తులు చేయబడినాయని, అశోక్‌నగర్ వద్ద ఒక వంతెన కొట్టుకుపోతే వెంటనే బాగుచేయించటానికి ఉక్కు స్తంభాలు అయన తెలియజేశారు

తోరవ వాపలు పరుస్తున్నా ఈ మరమ్మత్తులు నిర్విఘ్నంగా నిర్వహింపబడినట్లు చెప్పగా

అశోక్‌నగర్ నుంచి చిక్కడపల్లి పోయే రోడ్డు పూర్తైపోతే, ఇంజనీరింగు సిబ్బంది దానిని వెంటనే బాగుచేసేందుకు హుస్సేన్‌సాగర్ నల్లాకట్టలు కోయకుండా అగ్నిమాపక సిబ్బంది ముసి సి పలే ఇంజనీరింగు కార్మికులు గట్టిగా పనిచేశారని వివరించారు

వరదబాధితులకు సహాయం చేసేందుకు నగరంలో 12 పోట్ట సహాయ కేంద్రాలు ఏర్పాటు చేయబడినాయి అన్నారు

తరాలవల్ల కలిగిన నష్టాన్ని వివరిస్తూ కమిషనర్ ఈ విధంగా తెలియజేశారు 2500 ఇళ్లు దెబ్బతిన్నాయి 1000 ఇళ్లు, గుడిసెలు పడిపోయినాయి హైదరాబాదులో 7500 మందిని వీరింద్రాబాదులో 1000 మందినివార్ళనిళ్ళనుంచి ఖాళీ చేయించి సహాయకేంద్రాలలో చేర్చడం జరిగింది. 6456 మంది నిరాశ్రయులైపోయినారు వారికి సహాయ శిబిరాలకుచేర్చి, భోజన సౌకర్యాలు ఏర్పాటు చేశాము

అగ్నిమాపకదళంవారున్ను, పోలీసు బలంవారున్ను ఈ వాపలసందర్భంలో జరిపిన పేదకు వారిని కమిషనర్ అభినందించారు

కార్పొరేషన్‌లో చర్చ

జంట నగరాలలో వాపలవల్ల దెబ్బతిన్న ప్రాంతాలకు సహాయం సమకూర్చడం విషయమై కార్పొరేషన్ వారు నేడు చర్చించారు సోషలిస్టు సభ్యుడు శ్రీ గోస్వామి, పరిస్థితి తీవ్రతను విచారించి, ఏమి చర్యలు తీసుకోవలసి వుంటుందో ఆలోచించాలంటూ ఒక విరామ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు ఆ తర్వాత కమిషనర్ శ్రీ లోకనాథం పైన పేర్కొన్న ప్రకటన చేశారు.

తర్వాత ఈ వ్యవహారాన్ని గురించి 8 గంటలపాటు చర్చ జరిగింది జంట నగరాలకు వాటిలో వ ఈ అవస్థలో మునిసిపల్ సిబ్బంది, కమిషనరు ప్రజలకు చేసిన సేవను పథలోని ఇరువర్గాల వారు మెచ్చుకున్నారు "అయితే ఇందులోనూడా కొంత లోపం వుంది పాత హైదరాబాదు విషయంలో చూపవలసినంతశ్రద్ధ చూపడంలేదు" అని కొందరు విమర్శించారు

శ్రీ నజీర్ అహ్మద్ కొంతమంది కార్పొరేషన్ ఉద్యోగులను విమర్శించి, వారు పరిస్థితులకు అనుగుణంగా వ్యవహరించలేక పోయినారు అన్నారు

శ్రీ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఈ విషయంలో ప్రభుత్వం సహాయం కోరం అగడం మంచిదికాదనీ, వంటనే సహాయ కార్యక్రమాలను కార్పొరేషన్ వారే ప్రారంభించాలని ఇందుకోసం 4-5 లక్షలు మంజూరుచేయడం అవసరమని వాదించారు

పార్టీయా సంఘం అధ్యక్షుడు శ్రీ బదారీలాల్ సహా మాట్లాడుతూ, జంటనగరాలు ఎదుర్కొంటున్న విపత్కర పరిస్థితి ఎట్టిదో పార్టీయా సంఘం వారికి తెలుసునని ఇళ్లుఎడిపోయినవారి సహాయార్థం 15000 రూపాయలను మంజూరుచేయడం జరిగిందని, సహాయ కార్యక్రమాలు నడిపించడానికి 3 లక్షల రూపాయలు గ్రాంటు ఇస్తించవలసిందిగా ప్రభుత్వాన్ని అర్థిస్తూ ఈ సంఘం తీర్మానించి గూడా ఉన్నదని తెలియజేశారు

డిప్యూటీ మేయరు శ్రీ జగన్నాథరావు సమాధానం చెబుతూ, పత్రికలు నిర్మాణాత్మకంగా విమర్శించడం సబబని, అంతేగాని కార్పొరేషన్ గట్టిపని చేస్తూవుండగా పూర్తికి అడిపోయిడం సమర్థనీయమైనదని అన్నారు.

నైజాముకువిజ్ఞప్తి

హైదరాబాదులో మూసీనదికి 1908 లో ఒకసారి బ్రహ్మాండమైన వరదలు వచ్చాయి అప్పటి నైజాం నవాబ్ మీర్ మహబూబ్ అలీఖాన్ బాధితులకు కాగా సహాయంచేశారు నగరపాలక సంఘం సభ్యుడు శ్రీ నజీర్ అహ్మద్ ఖాన్ విచక్షణాన్ని ప్రవేశపెట్టారు నవాబ్ మీర్ ఉస్మాన్ అలీఖాన్ సూడా ఇట్లాచేస్తే కొంతమంది, వరదబాధితుల సహాయార్థం ఏర్పాటు చేయబడిన మేయరు నిధికి ఉదారంగా విరాళం ఇవ్వడం తమ విధి విజ్ఞప్తి చేశారు

1 08 లో నైజాం నవాబ్ మీర్ మహబూబ్ అలీఖాన్ తమహల్లాను అశ్రితులకు తలదాచుకునేందుకు ఇవ్వడమేగాక, ఎంతో ధనాన్ని వారి సహాయార్థం ఖర్చుపెట్టారు

హుస్సేన్ సాగర్, మూసీ, ఉస్మాన్ సాగర్ హిమాయత్ సాగర్‌లలో నీటి మట్టం తగ్గి, వరదలు వెనక్కుతీసుకున్నాయి

నగరంలో వివిధ ప్రాంతాలలోను జరిగిన పైప్లైన్ మరమ్మత్తులు త్వరలో పూర్తి అవుతాయి యాసూరం నిర్మాణ పర్యంలో 60 ఇళ్లు కూలిపోయినట్టు మునిసిపల్ కార్పొరేటర్ శ్రీ లలిత్ బరోర్ తెలియచేస్తున్నారు

రామగోపాల్‌పేట నిర్మాణపర్యం కార్పొరేషన్ సభ్యుడు శ్రీ సి. వెంకయ

అ. భా యువజన కాంగ్రెస్ మహాసభ

కార్యక్రమం వివరాలు

(స్వకీయ విలేఖరి)

నెల్లూరు సెప్టెంబరు 20 ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అఖిలభారత యువజన కాంగ్రెస్ విడత మహాసభ ఆహ్వాన సంఘాధ్యక్షుడు అయిన శ్రీ జొన్నల గడ్డ రాధాకృష్ణారెడ్డి కడిక్కడ తెలిపారు.

అఖిలభారత యువజన కాంగ్రెస్ మహాసభ విషయమై శ్రీ రాధాకృష్ణారెడ్డి యిలా చెప్పారు "మహాసభ తేదీలు 23,24 25 తేదీలలో తిరుపతిలో వేంకటేశ్వరనగర్ లో జరుగుతుంది ఢిల్లీ, బొంబాయి కలకత్తా, విజయవాడల నుండి ప్రత్యేక రైళ్ళలో 23 వ తేదీ రాత్రికి తిరుపతికి 6 వేలమంది ప్రతినిధులు వస్తారని భావించబడుచుంది. మహాసభ జరిగే వేంకటేశ్వరనగర్ కు రెండు ప్రధాన ద్వారాలు శ్రీ శ్రీ శ్రీ టాండన్, డా॥ బి సి రాయ్ గార్ల పేరున ఏర్పాటు చేయబడినవి. ఆంధ్రప్రదేశ్ పత్రాసు మైసూరు ముఖ్యమంత్రులు, ఆంధ్రప్రదేశ్ మంత్రులు శ్రీయుతులు కోసు బ్రహ్మానందరెడ్డి, ఎం చెన్నారెడ్డి, అప్పారావు పై శేషరావ ప్రభృతి పి వి జి రాజు ఎ బలరామరెడ్డిగార్లు, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కార్యదర్శులు శ్రీ విజయ భాస్కర్ రెడ్డి శ్రీ పెమ్మరాజు వెంకటరావు కేంద్ర ఆరోగ్యశాఖ ఉపమంత్రి శ్రీ రాజు, ప్రసంద యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ రవీంద్రవర్మ అఖిలభారత యువజన కాంగ్రెస్ మాజీఅధ్యక్షుడు శ్రీ రామ్‌లాల్ ఖరక్, అఖిలభారత కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ కె కె షా గార్లు మహాసభకు హాజరవుతారని తెలుస్తున్నది.

28 వ తేదీ ఉదయం ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కొట్టపాటి బ్రహ్మయ్య పతాకావిష్కరణోత్సవం జరుపుతారు. అఖిలభారత యువజన కాంగ్రెస్ తృతీయ క్రీడోత్సవాలకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ శ్రీ ఎన్ సంజీవరెడ్డి ప్రారంభోత్సవం చేస్తారు. పూర్వాంత్రి అఖిలభారత యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ బిజ్ మోహన్ ను పెద్ద ఊరేగింపుగా తీసుకెళ్ళుతారు. శ్రీ బిజ్ మోహన్ అధ్యక్షతన విహించిన మహాసభను దేశీయ సంఘమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ప్రారంభిస్తారు. మహాసభ జరిగే మూడ్నాళ్ళు ఆటల పోటీలు పాంక్రాటికి కార్యక్రమాలు నిర్వహించబడుతవి. వేంకటేశ్వరనగర్ కు వెలుపల దాదాపు 400 మంది యువజన కాంగ్రెస్ సభ్యులు పోతున్నారని తెలుస్తున్నది.

తిరుపతిలో ఏర్పాట్లు

హైదరాబాదు సెప్టెంబరు 20. ఈ నెల 23 నుండి తిరుపతిలో జరగనున్న అఖిలభారత యువజన కాంగ్రెస్ మహాసభలకు ఏర్పాట్లు తీవ్రంగా జరుగుతున్నాయి.

విదేశాలనుండివచ్చే సోహార్దత్ ప్రతినిధులూ సహా దాదాపు అయిదు వేల మంది ప్రతినిధులు, ఆటగాండ్రు మూడు రోజులు జరిగే ఈ సమావేశాల్లో పాల్గొనగలరని భావిస్తున్నారు.

లండన్‌లో జరిగిన జాతీయ ఉత్పాదక సంఘం వార్షిక సమావేశంలో ప్రసంగించారు ఈ సంఘం అధ్యక్షుడు ఇనుమా ఉక్కు వ్యాపారుల ఫెడరేషన్ అధ్యక్షుడు హారీ దగ్లస్ ఆయన వెంటవున్నారు యు పి ఐ ఫోటో]

చక్కెర, ధాన్యాల ధరల అదుపు

చౌకదుకాణాలు పెంచాలని రాష్ట్రాలకు కేంద్రం ఆదేశం

న్యూఢిల్లీ సెప్టెంబరు 20: అహార ధాన్యాల టోకు ధరలు, చక్కెర టోకుధర అదుపులోకి వచ్చినట్లు అధికార వర్గాలలో విచారించగా తెలిసింది.

క్రితం రెండు వారాలుగా నిల్వలను ఎక్కువ అమ్మకానికి విడుదలచేసిన ఫలితంగా నే ఈ ధరలు నిలకడకు వచ్చాయి. గోధుమధరలు తగ్గుముఖం కూడ చూపాయి. కేంద్రం నిల్వలనుండి, గోదామురాగిన ప్రాంతాలకు పంపుచేయడం వల్లనే ధరలు తగ్గుతున్నట్లు జోస్యాలు పలువురు వర్గాలవారు తెలిపారు.

రాష్ట్రప్రభుత్వాలు చౌకదుకాణాలను ఎక్కువగా ఏర్పాటుచేసి ఇప్పుడున్న దుకాణాలద్వారా ఎక్కువ ఆహార ధాన్యాలను ప్రజలు కొనుక్కొనేట్లు చేసే విషయం ఆలోచించాలని కేంద్రప్రభుత్వం కోరింది.

చక్కెర విషయంలో టోకుధరలు నిరుటికన్నా ఎక్కువగా లేవని, చిల్లర ధరమాత్రం కొద్దిగా పెరిగిందని తెలిసింది. మామూలు కోటాకన్నా ప్రతి నెలా అదనంగా 40 వేల టన్నుల చక్కెర విడుదలచేస్తున్నారు. ఈ సంవత్సరం చక్కెర బాడకం మరో రెండులక్షటన్నులు పెరుగవచ్చని అంచనా. అడపా దడపా, కొంత వ్యత్యాసం ఉన్న మొత్తంమీద చక్కెర ధరలు నిలకడగా ఉన్నవని అధికారుల అభిప్రాయం.

క్రితంవారం 250 వేల టన్నులచక్కెర అమ్మకానికి విడుదల చేశారు. ఇదికాక దసరా, దీపావళి పండుగలకు చాలా విడుదల చేయవచ్చు.

మద్రాసులో విషాహారం కేసులు

మద్రాసు సెప్టెంబరు 20 — పెరంబూర్ బారక్స్ ప్రాంతంలో మంగపతి వాయకనపేటలో నివసిస్తున్న ఒకకుటుంబంలోని ముగురు పోయినట్లు, విషాహారంతిన్న లక్షణాలు కన్పించడం చేత ఆస్పత్రిలో చేర్చారు అన్నామలై (వయస్సు 16) రామలింగం (5) ధర్మలింగం (10) విన్న పాయత్రం చలి అన్నం తిన్నారని తిన్న కొద్దేపట్లో వాంతులు ప్రారంభమైనవని, ఆ ముగురిని, తల్లి జబారీ ఆస్పత్రికి తీసుకువచ్చిందని తెలిసింది.

ఏడు బావుల ప్రాంతంలో జానయణస్వామి వీధి నివాసి అయిన జాన్ (వయస్సు 28) విన్నరాత్రి నీవిడుకు వెళ్ళి, అట అయినవారివారి ఒక హోటల్ లో మసాలాదోసె తిన్నాడట తినిన వెంటనే విరేచనాలు ప్రారంభమైనవని విషాహారం తిన్న లక్షణాలని అనుమానించి ఆస్పత్రికి చేర్చారు.

మందరం (25 ఏళ్ళు) అనే మరొక తమ ఒక టీ హోటలులో దోసెతిని వెంటనే వాంతులు చేసుకోడంతో ఆస్పత్రిలో చేర్చారు.

కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ డి. సంజీవయ్య

కోయంబత్తూరుకు 22న రాక

కోయంబత్తూరు సెప్టెంబరు 19 కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ డి సంజీవయ్య యీనెల 22 వ తేదీన కోయంబత్తూరు పందర్శిస్తారని జిల్లాకాంగ్రెసు కార్యకర్తల ఆదేశాల కాపల పత్రికల పార్లమెంటుసభ్యుల సమావేశంలో ఉన్నట్లుపేర్కొని జిల్లాకాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఆర్ కందస్వామి తెలిపారు.

ఈ సమావేశానికి జిల్లాలోని స్థానిక సంస్థల కాంగ్రెసు సభ్యులు కూడా హాజరవుతారని అఖిలభారత కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ కె కె షా కోరి ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె గోవిందన్ నాయర్ గారి కూడా ఉపన్యసిస్తారని శ్రీ కందస్వామి తెలిపారు.

అంగోలా విషయంలో పోర్చుగల్ పై ఆంక్షలు

సమితి సర్వప్రతినిధి సభకు వలసరాజ్య సంఘం సిఫార్సు పాశ్చాత్యుల వ్యతిరేకత

ఐక్యరాజ్య సమితి సెప్టెంబరు 18

అంగోలా విషయంలో పోర్చుగీసు పై ఆంక్షలు విధించడానికి అనుమతి కోరుతూ సర్వప్రతినిధి సభకు వలసరాజ్య వ్యవహారాల సంఘం చేసిన తీర్మానాన్ని ఆమోదించింది. ఈ తీర్మానాన్ని సభ పరిశీలిస్తుంది. దీనివిరోధిస్తే రష్యా, యుగోస్లావియాలతో సహా 9 ఆఫ్రో-ఆసియా రాజ్యాలు కలిసి ప్రతిపాదించాయి.

బ్రిటన్ అమెరికా ఆస్ట్రేలియా తీర్మానానికి ప్రతికూలంగా వోటు చేశాయి. ఇటలీ వోటు చేయలేదు.

ఒడ్డుటు గమర్చగా వచ్చే ఏడాది మధ్య ప్రాంతాలలోని సమితి సత్వరీకరణ వ్యవహారాలకు సమితి పునర్నిర్మాణ కార్యదర్శి శ్రీ ఉథాంత్ చేసిన సర్వప్రతినిధి సభకు 19 వ56 870 డాలర్ల అందజా బడ్జెటును సమర్పించారు.

సభ అంగోలా ప్రజలకు మానవతాపూర్వకంగా హత్యలు చేయటాన్ని విరమించాలని పోర్చుగల్ కు సహాయాన్ని ముఖ్యంగా ఆయుధ సహాయాన్ని ఆపివేయాలని పశ్చిమరాజ్యాలను కోరాలని ఈ మధ్యనే దీర్ఘకాలం అధ్యయనం చేస్తున్నది.

అంగోలాలోని రాజకీయ ఖైదీలను విడుదల చేయాలని రాజకీయపక్షాలపై ఆంక్షలు తొలగించాలని ఆఫ్రికన్ ప్రజలకు అధికారాన్ని పూర్తిగా బదలాయింపు చేయటానికి కుట్రలు మానివేయాలని ఎన్నికలు స్వేచ్ఛగా ఎన్నికలు జరపాలని సమితి ఎన్నికలు కూడా తీర్మానం పోర్చుగల్ ను కోరుతున్నది. పోర్చుగల్ ఈ తీర్మానాన్ని సర్వప్రతినిధి ధిక్కరిస్తే మండలి మామకటి తీర్మానాలను అమలు చేయటానికి విరోధించేచర్యలలో పోర్చుగల్ ఈ తీర్మానాన్ని అంగీకరించి పనిచేయటానికి అనువైన చర్యలను తీసుకోవలసిందిగా ధిక్కరించిన సర్వప్రతినిధి ధిక్కారాలని తీర్మానం విన్నవించింది.

ఈ తీర్మానం అంగోలా ప్రజలకు స్వాతంత్ర్యం కలగటానికి సహాయపడుతుందని తెలుపుతూ బ్రిటన్ అమెరికా ఆస్ట్రేలియా ప్రతిపక్షాలు ప్రతికూలంగా వోటు చేశారు. అంగోలా ప్రత్యేక భూపంపం విషయం ఇంకా రాజకీయమయిందుగా తీర్మానాన్ని ప్రవేశపెట్టటానికి, వారు అభ్యంతరం తెల్పారు.

దక్షిణ కజగస్థాన్ కమ్యూనిస్టు పార్టీ

కార్యదర్శి బర్తరఫ్

మాస్కో సెప్టెంబరు 17 దక్షిణ కజగస్థాన్ లోనిచింకెంట్కా ప్రాంతపు కమ్యూనిస్టుపక్ష సంఘం తొలి కార్యదర్శి శ్రీ బి బి ముకరవ్ ఎదవిచేయబడ్డారని కజగస్థాన్ పార్టీ పత్రిక తెలియజేసింది.

వారి పదవిని 1960 ప్రారంభం నుండి నిర్వహిస్తున్నారు. బర్తరఫ్ కు కారణమేమి తెలియజేయబడలేదు. కాని ఈ నిర్ణయం తీసుకున్న సంఘం ఆ ప్రాంతంలో పత్తిపంటలు తీవ్రంగా దెబ్బతిన్న విషయాన్ని చర్చించింది. శ్రీ ముకరవ్ స్థానంలో ఇదివరలో ఆల్మా ఆటా ప్రాంతీయ సంఘం రెండవ కార్యదర్శిగా పనిచేసిన పార్టీ అధికారి, శ్రీ ఎ ఎ ఎ ఫ్రాన్స్ ఎన్నుకోబడ్డారు.

కజగస్థాన్ కేంద్రకమిటీ సారం ప్రధాని శ్రీ పాల్కిన్ డాల్ రెట్రోస్ ను బర్తరఫ్ చేసింది. ఈ రిపబ్లిక్ ధాన్యం పంట బాగా తగటమే ఇందుకు కారణంగా కనబడుతున్నది.

విజయవాడ సంయుక్త 4 వ వారము
విశాఖపట్నం 2 వ వారము

'హాంగ్ కాంగ్'
(ఈస్ట్‌మన్ కలర్)
అశోక్‌కుమార్, బి సరోజాదేవి కె యన్ సింగ్, హెలెన్ ఓం ప్రకాష్ మరియు
ఇంటర్నేషనల్ డాన్సర్సు బిల్లీ డి లియో, కింగ్ అండ్ కిట్టి
డైరెక్షన్ పాఠీ
అంధ్ర వాణి రిలీజు విజయవాడ
మ్యూజిక్ : ఓ పి నయ్యార్
పీడెడ రామకృష్ణా ఎలిస్ రిలీజ్ సంతకల్

అన్యాంతిమరాలను అక్రమంగా పంపిన పాకిస్తానీల పంపివేత

ఆయూబ్‌కు నెహ్రూ ఏహామీ ఇవ్వలేదని వెల్లడి పాక్ పత్రికల దుష్ప్రచారం ఖండన

న్యూఢిల్లీ సెప్టెంబరు 19 అక్రమంగా ప్రవేశించిన పాకిస్తానీలను త్రిపుర అస్సాంలనుండి పంపివేయడం ఆపివేయబడుతుందని పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ ఆయూబ్ ఖాన్‌కు ప్రధాని శ్రీ నెహ్రూ ఎలాంటహామీ యివ్వలేదని అధికార ప్రతినిధి నేడిక్కడ పత్రికా విలేఖరులకు తెలియజేశారు.

లండన్‌లో తొలి 11 వ తేదీన ఉభయ పాయకులకు ధ్యాంతి పేపు జరిగిన సంభాషణ సందర్భంగా, త్రిపుర, అస్సాంలనుండి పాకిస్తానీలను పంపివేయటం జరిగిందని యిరువురి ప్రాంతాలలో నివశిస్తున్నారని అధ్యక్షుడు ఆయూబ్ ఖాన్ ప్రధాని శ్రీ నెహ్రూను హామీ పరిచినట్లు కొన్ని పాకిస్తానీ పత్రికలు ప్రకటించాయి. పాకిస్తానీలను వెళ్ళగొట్టడాన్ని పాకిస్తాన్ ప్రభుత్వం ఎంతో తీవ్రంగా పరిగణిస్తున్నదికూడా అధ్యక్షుడు ఆయూబ్ శ్రీ నెహ్రూకు స్పష్టపరచాడట.

వాస్తవమూరమునైన యీ వార్తలను సవరిస్తూ త్రిపుర, అస్సాంలనుండి పాకిస్తానీలను పంపివేసే విషయంలో జోక్యం చేసుకొని, పాకిస్తానీలను పాశవికంగా పంపివేయడాన్ని తాత్కాలికంగా ఆపుజేస్తూ ఉత్తర్వు జారీచేసినందుకు ప్రధాని శ్రీ నెహ్రూకు అధ్యక్షుడు ఆయూబ్ ఖాన్ తన కృతజ్ఞతను కలిగించాడని అధికార ప్రతినిధి యిక్కడ చెప్పారు. అక్రమంగా ప్రవేశించిన పాకిస్తానీలను పాశవికంగా పంపివేయడం ప్రస్తుతానికి నిలిపివేయబడింది. మాత్రమే ప్రధాని నెహ్రూ చెప్పారని అధికార ప్రతినిధి చెప్పారు.

ధన్యవాదాలు— నేను కూడా సిజర్సు మాత్రమే కాలుస్తాను

ఈ యిద్దరేకాదు —ఏటా సంవత్సరములు పైగా వల్లె వల్లెలోనూ వాడ వాడలలోనూ దేశమంతటా అనేక తరాలు వేలాది ప్రజలు సిజర్సు సిగరెట్టును కాల్చి కొనియాడుచున్నారు దినదినాభివృద్ధి చెందుచున్న దాని వాడకమే సిజర్సు యొక్క విలువకు తార్కాణము సిజర్సు వాస్తవమైన సిగరెట్టు —దాని రుచి మరచి పోరానిది— దాని సువాసన అద్భుతము దరిలాంటైన వేసవి కాలమైనా వర్షాకాలమైనా వరే సిజర్సు ఎల్లవేళలయందును సంతృప్తి పరచును.

IWT 227DH

12,000 మైళ్లకుపైన PHILLIPS

ఫిలిప్స్ బైసికిల్ మీద

రాజమాణిక్యము అఖిలభారత దేశప్రయాణం చేసి

ఫిలిప్స్‌వారి పరిష్కతలో వైశిష్ట్యాన్ని ప్రత్యక్షంగా చూపిస్తున్నాడు

1961 ఆగస్టు 15 వ తేదీని 21 సంవత్సరముల వయస్సుగల వి. రాజమాణిక్యము మద్రాసు నుంచి అఖిలభారత దేశప్రయాణానికి ఫిలిప్స్ సైకిల్‌మీద బయలుదేరినాడు. అతడు ఇప్పుడు సువాయాసంగా ఎట్టి ఒడుదుడుకులు లేకుండా 12 000 మైళ్ళు ప్రయాణం చేశాడు.

దేశమంతటా మా తీర్పు కొంతమంది నుండి వార్తలివి :

మైసూరు—అక్టోబరు 7 1961 "రాజమాణిక్యం సంతోషంగా ఉన్నాడు సైకిల్ మంచి స్థితిలో ఉంది"

జామ్‌నగర్—డిసెంబరు 2 1961 "సైకిల్ కెక్కువదూర రేడు—ప్రయాణానికి"

జాన్సీ—ఫిబ్రవరి 11 1962 "రాజమాణిక్యముగారు 8,072 మైళ్ళు ప్రయాణంచేసి ఇక్కడికి చేరారు సైకిల్ చక్కగా పనిచేస్తుంది"

అమృత్‌సర్—మార్చి 18 1962 సిలిప్స్ వారికి శుభ్రతెల్పుంది—విశేషమైన సైకిళ్ళు తయారీకి ఇదే కార్యాలయం"

కాన్పూర్—మే 16 1962 "ఇతడు 11,306 మైళ్ళు ప్రయాణం చేశాడు సైకిల్ మంచి స్థితిలో ఉన్నది."

పాట్నా—మే 29 1962 "రాజమాణిక్యంగారు 11,988 మైళ్ళు ప్రయాణం చేశారు .. సైకిల్ ఇంకా కొత్తగానే తయారుగా ఉంది"

రాజమాణిక్యము దిగ్విజయంగా ప్రయాణం సాగిస్తున్నాడు ఇంకా దేశంలో ఎన్నెన్నో ప్రదేశాలు చేరాడి మైళ్ళు సిలిప్స్ సైకిల్‌మీద ప్రయాణంచేసి చూడవలసి ఉంటుంది ఇతడు!

సిలిప్స్ సైకిళ్ళు

నమ్మకమైనవి

మీరు కేవలం 10 మైళ్ళు కొత్తగా మూడునెలల సంవత్సరాలు కొత్తగా రాజమాణిక్యం చెప్పిన దూరం చెల్లాంటి రాజమాణిక్యమవంటి కార్యసాధకులైన వేలయువకుల అవసరాలకు తగినదిగా ఫిలిప్స్ సైకిళ్ళు ప్రత్యేకంగా నిర్మింపబడినవి. అద్భుతమైన మెంటరు ఉక్కుతో తయారైనవి. మంచి కెపాసిటీకా గట్టిగా ఉంటాయి.

70 ఏళ్ళ బట్టి ప్రచండ ప్రత్యాతివెంబడిక సిలిప్స్ సైకిల్ వేడు అతి తప్పకుండా ఫిలిప్స్ సైకిల్స్ వారి క్రొత్త కార్యాలాలో నిర్మింపబడుతుంది

ఫిలిప్స్ సైకిల్స్ ఆఫ్ ఇండియా అంతర్జాతీయ సంస్థ

IWT TIC/PH-1054

కేరళలో మిశ్రమ ప్రభుత్వం కొనసాగడమే వాంఛనీయం

కాంగ్రెసు అధ్యక్షుల అభిప్రాయం

త్రివేండ్రం సెప్టెంబరు 19 కేరళలో కాంగ్రెసు-ప్రజాపోషకులు పార్టీల మిశ్రమప్రభుత్వం తమకు తెలిసినంతవరకు చక్కగా పార్టీగా పని చేస్తున్నదని, మిశ్రమప్రభుత్వము కొనసాగడం వాంఛనీయమని కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ డి సంజీవయ్య నేడిక్కడ చెప్పారు.

పత్రికా విలేఖరుల సమావేశంలో ప్రశ్నలకు సమాధానమిస్తూ మిశ్రమ ప్రభుత్వం పనిచేయటంపై తమకెలాంటి తీర్మానాలు రాలేదని కాంగ్రెసు అధ్యక్షులు చెప్పారు. కేరళ కాంగ్రెసుపైనగాని, మిశ్రమప్రభుత్వంపట్లగాని ప్రస్తుతము ప్రత్యేకశ్రద్ధ చూపవలసిన అవసరము లేదన్నారు.

కేరళలో మిశ్రమప్రభుత్వము పార్టీగా పని చేయలేదనే విషయానికి దేశీయాంగమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి చేసిన సూచనలు అమలు జరుపబడుతున్నవాళ్ళే అని అడగగా, అమలు జరుగుతున్నవని శ్రీ సంజీవయ్య చెప్పారు.

జూలైలో కేరళ రాజధానికి వచ్చినప్పుడు దేశీయాంగమంత్రి శ్రీ శాస్త్రి మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. కొన్ని పార్టుపోలీసులను తిరిగి పంపాయించే సమస్యను ముఖ్యమంత్రి శ్రీ పట్టం తాను పిళ్ళతో చర్చించారు. తిరిగి జాతి మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేయబడింది]

మిశ్రమ ప్రభుత్వంకంటె కాంగ్రెసు శ్రేయస్సు తమకు ఎక్కువని కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ డి సంజీవయ్య ఒక ప్రశ్నకు సమాధానమిచ్చారు.

కేరళలో కాంగ్రెసు వ్యవస్థే బలంగా వున్నదని మీరు చెబుతున్నారు మీ (కాంగ్రెసు) ప్రభుత్వాన్నే ఏర్పాటు చేస్తారా? అని అడుగగా, ఆ విషయాన్ని సరిగా పరిశీలించడం అవసరమని, ఆ విషయాన్ని చర్చించాల్సిన అవసరం మేర్పడిందని తాను అనుకోవడం లేదని శ్రీ సంజీవయ్య చెప్పారు.

దేశీయాంగమంత్రి రాక

రాష్ట్ర రాజకీయ పరిస్థితిని స్వయంగా తెలుసుకునే నిమిత్తము దేశీయాంగమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేడిక్కడకు వచ్చారు. కాంగ్రెస పి ఎస్ పి మిశ్రమ మంత్రివర్గం పార్టీగా పనిచేసే గడువుగాను తమ గతి జాలెలో చేసిన సూచనల అమలుకు సంబంధించిన విషయాలగూర్చి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి కేరళముఖ్యమంత్రి శ్రీ థానుపిళ్ళై (పి ఎస్ పి) తోను కాంగ్రెసు మంత్రులు తదితర నాయకులతోను చర్చలు జరుపుతారని వారి సన్నిహితవర్గాలవారు చెబుతున్నారు.

ప్రజారోగ్యశాఖ మంత్రి శ్రీ కె వేలప్పన్ మృతివల్ల ఏర్పడిన ఖాళీకి ఎవరిని నియమించాలనే సమస్యనుగూర్చి కూడా శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి కాంగ్రెసు నాయకులతో చర్చిస్తారు. శ్రీ శాస్త్రి నేటిరాత్రి కేరళప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె గోవిందన్ నాయర్‌ను మంత్రులు శ్రీ ఆర్ శంకరి, సి టి లాలీ శ్రీ ఎ డామోదరన్ మీనన్‌గారిని కలుసుకొంటారు. కేరళ గవర్నర్ శ్రీ వి విశ్వనాథన్, ముఖ్యమంత్రి శ్రీ థానుపిళ్ళైగార్లతో చర్చలు జరుపుతారు. శుక్రవారం ఉదయం ఢిల్లీకి బయలుదేరి వెళ్లుతారు.

మంత్రి మండలిలో వర్గ నాయకత్వం

శ్రీ మొరార్జీ ఖండన

వాషింగ్టన్ సెప్టెంబరు 19 — కేంద్ర మంత్రివర్గంలోని మితవాద పక్షానికి తాను నాయకత్వం వహిస్తున్నానన్న సూచనను ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ గతరాత్రి ఇక్కడ ఖండించారు.

గత రాత్రి ఇక్కడ భారత రాయబారి కార్యాలయంలో సూచేసిన భారతీయుల ప్రశ్నలకు సమాధానం శ్రీ మొరార్జీ ఈ విధంగా స్పష్టంచేశారు.

కేంద్ర మంత్రివర్గంలోని మితవాద పక్షానికి శ్రీ మొరార్జీ నాయకత్వం వహిస్తున్నారని వార్తలపై మీ వ్యాఖ్యానం ఏమిటి? అని ఒకరు ప్రశ్నించారు.

మితవాదపక్షం లేదా అభివృద్ధివాదపక్షానికి తాను నాయకత్వం వహిస్తున్నానటం తమకు నిజాయితీలేదని ఆరోపించటమే నని శ్రీ దేశాయ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆర్థిక కార్యక్రమాలను ఇతర కార్యక్రమాలను తాను పంపూర్ణంగా ఆమోదించానని, పార్టీ హామీవాద కార్యక్రమాలు పీటిలో భాగమే నని వివరించారు.

అంతేకాక భారతదేశంలో టి పేద దేశానికి హామీవాద కార్యక్రమం నిజానికి గత్యంతరంలేదని కూడా ఆర్థిక మంత్రి చెప్పారు.

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd by S Radhakrishna at The Andhra Patrika Press 6 & 7 Thambu Chetty Street Madras 1 Editor S Sambhu Prasad Phone Madras 22244 & 21747 Hyderabad 5703